News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :4 | ఖమ్మం | బుధవారం ఫిబ్రవరి 18, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్



## నాణ్యమైన విద్యాసంస్థలకు నెలువుగా నగరం

**జీవవిజ్ఞాన రంగంలో 73,000 కోట్లకు పైగా పెట్టుబడులు**

**రెండేళ్లుగా స్పష్టమైన విజన్తో ముందుకు వెళుతున్నాం**

**బయో ఏషియా సదస్సు ప్రారంభంలో సీఎం రేవంత్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 17:** హైదరాబాద్ అంటే చార్మినార్.. బిర్యానీ.. ఫార్మా.. సాఫ్ట్వేర్ అని గుర్తు.. కానీ ఇవాళ గ్లోబల్ మాన్యుఫాక్చర్కి కేంద్రంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాణ్యమైన విద్యాసంస్థలు.. ఇక్కడ ఉన్నాయి.. హైదరాబాద్ క్యాపబుల్ సెంటర్గా మారిందన్నారు. హైటెక్స్లో బయో ఏషియా 2026 సదస్సును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ముందస్తు విజన్, పాలసీతో ముం ఓదుకు వెళుతున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో రూ. 73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. కొద్ది వారాల క్రితం దావోస్లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం.. జీనోమ్ వ్యాలీని విస్తరించాం.. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం.. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేసాం? అనేక గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లను ఆహ్వానించామని తెలిపారు. మిగతా 2 లో



### ఐదు నుంచి పది అంతస్తుల్లో
# ఇందిరమ్మ ఇళ్లు

- క్యూర్ పరిధిలో నిర్మాణానికి త్వరలో శ్రీకారం
- పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లకు మార్చి నాటికి లబ్ధిదారుల ఎంపిక
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మంత్రులు శ్రీధర్బాబు, పొన్నం, అజారుద్దీన్లతో కలిసి సమీక్ష

**హైదరాబాద్,** మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ) పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, డి.శ్రీధర్బాబు, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్తో కలిసి క్యూర్ పరిధిలో - మిగతా 2లో...

# తీరంలో యుద్ధ నౌకల జాతర

**రాష్ట్రపతి విందుతో లాంఛనంగా ప్రారంభమైన ఐఎఫ్ఆర్**

**నేడు ఐఎన్ఎస్ సుమేధలో ప్రయాణించనున్న ద్రౌపదీ ముర్ము**



ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం రాత్రి విశాఖ ఈఎన్సీ ఆఫీసర్స్ మెస్లో విందు (ప్రెసిడెన్షియల్ బాంక్వెట్) ఇచ్చారు. ఈ అంతర్జాతీయ ఉత్సవానికి హాజరవుతున్న వివిధ దేశాల నేవీ చీఫ్లకు దేశ రక్షణ దళాల సుప్రీం కమాండర్ హోదాలో రాష్ట్రపతి విందు ఇవ్వడం ఆనవాయితీ. ఈ విందుతో ఐఎఫ్ఆర్ లాంఛనంగా ప్రారంభమైనట్లు భావిస్తారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ అబ్దుల్ నజీర్, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆయన సతీమణి అన్నా లెజినోవా, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్మన్ రోషిణి అపరంజి, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

### అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి..
# సస్పెండ్ చేస్తానని వార్నింగ్

**పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై రేవంత్ సమీక్ష**

రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచే ఫీల్డ్లో ఉండాలని, రోజూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.పురపాలక శాఖపై మంగళవారం కీలక సమీక్ష నిర్వహించారు.

## క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి

- ఫీల్డ్కు వెళ్లని అధికారులను తొలగిస్తాం
- నెక్లెస్ రోడ్డులో మల్టీలెవల్ కారు పార్కింగ్
- కొత్త మేయర్లు, మున్సిపల్ చైర్మన్లకు ఒకరోజు శిక్షణ
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి


2

# బంగ్లా ప్రధానిగా రహమాన్ ప్రమాణం



ఢాకా: బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా బీఎన్పీ నేత తారిఖ్ రహమాన్ (60) మంగళవారం పదవీ ప్రమాణం చేశారు. సంప్రదాయానికి - మిగతా 2లో...

# ఆ యుద్ధ నౌకలు మునిగిపోవచ్చు ట్రంప్‌నకు ఖమేనీ హెచ్చరికలు

దఅమెరికా-ఇరాన్ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇస్లామిక్ రిపబ్లిక్ను కూలదోయడంలో అమెరికా ఎప్పటికీ విజయం సాధించబోదన్నారు. అంతేకాదు.. - మిగతా 2లో...



# ఐబొమ్మ రవికి కఠిన షరతుల బెయిల్



- ఇంటర్నెట్ వాడడానికి నిషేధం
- కోర్టుక పాస్ పోర్టు సరెండర్
- విదేశాలకు వెళ్లడానికి వీల్లేదు

సినిమా పైరసీ కేసులో సంచలనం సృష్టించిన 'ఐబొమ్మ' వెబ్సైట్ నిర్వాహకుడు ఇమంది రవికి ఎట్టకేలకు ఊరట లభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అతనికి హైదరాబాద్లోని నాంపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది నవంబర్లో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రవిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 2

### రాజకీయాల్లో ఉండాలా, వద్దా అనేది
# అర్థం కావడం లేదు

**తొర్రూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ వశం కావడంపై కంటతడి**

**లాటరీలో తొర్రూరును కొట్టేసిన కాంగ్రెస్**

- 7 సీట్లు మాత్రమే గెలిచినా వరించిన విజయం
- చైర్మన్గా శ్రవణ్ కుమార్ ఎన్నిక
- తొర్రూరు చేజారడంతో ఎర్రబెల్లి కన్నీరు

2





# ఘనంగా కేసీఆర్ బర్త్డే

**తెలంగాణ భవన్లో 72 కిలోల భారీ కేక్ కట్ చేసిన నేతలు** 2

### అదో తుగ్లకీయ
# కమిషన్

**ఎన్నికల సంఘంపై మమత ఆరోపణ**



కోల్కతా: ఎన్నికల సంఘం "తుగ్లకీయ కమిషన్"లా వ్యవహరిస్తోందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం 2

# సోషల్ మీడియాకు 'వయసు' కత్తెర



- కేంద్రం కీలక యోచన!
- చిన్నారుల వినియోగంపై పరిమితులు..
- టెక్ కంపెనీలతో చర్చలు
- డీప్‌ఫేక్‌లు, డిజిటల్ అడిక్షన్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు

సామాజిక మాధ్యమాల వినియోగం వల్ల తలెత్తుతున్న దుష్పరిణామాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. సోషల్ మీడియా వినియోగంపై వయసుల వారీ పరిమితులు (ఏజ్ బేస్డ్‌రిస్ట్రిక్షన్స్) విధించే దిశగా అడుగులు వేస్తోంది. ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో భాగంగా కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. 2

# భారత్ - ఫ్రాన్స్ సరికొత్త రక్షణ శకం

- రూ. 3.25 లక్షల కోట్ల రఫేల్ మెగా డీల్‌పై ముందడుగు..
- 114 యుద్ధ విమానాల కొనుగోలుకు రంగం సిద్ధం
- 96 విమానాలు భారత్‌లోనే తయారీ!
- మెక్రాన్‌తో ముంబైలో మోదీ భేటీ

2



# గ్లోబల్ మ్యానుఫాక్చరింగ్ కేంద్రంగా హైదరాబాద్

- **మొదటి పేజి తరువాయి**

ఇది సాధారణ అభివృద్ధి కాదు.. ఇది దృఢమైన దృష్టి ఫలితమని వెల్లడించారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయోఏషియా 2026 అని సీఎం తెలిపారు. ఈ సభను చూస్తుంటే నేను గర్వంగా చెప్పగలను.. బయోఏషియా తన పేరును దాటి, బయో వరల్డ్ గా మారుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడ హాజరయ్యారు.. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారని తెలిపారు. సైన్స్, ఎఐ బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులను కలిసినప్పుడు అసాధారణమైన ఫలితాలు వస్తాయన్నారు. హైదరాబాద్లో జరుగుతున్న బయోఏషియా సదస్సు దావోస్లో జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం లాంటి అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకం నాకు ఉందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ముఖ్యంగా జీవవిజ్ఞాన రంగంపై మా దృష్టిని మీతో పంచుకుంటాను. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యమన్నారు. ప్రస్తుత జీవ విజ్ఞాన ధోరణులను చూస్తే పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్లు, చిన్న మధ్య తరహా సంస్థలు, ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరమని తెలిపారు. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు.

తెలంగాణ అలాంటి వాతవరణాన్ని కల్పిస్తుంది. దీనికి సమాధానం హైదరాబాదేనని అన్నారు. బల్క్ డ్రగ్స్ నుండి బయాలజిక్స్ వరకు, తయారీ నుండి ఆవిష్కరణ వరకు, భారతదేశం నుండి ప్రపంచ స్థాయి వరకు తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు, ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నామని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారిందన్నారు. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదామని చెప్పారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టండి,మీ ఉఅఅలను స్థాపించండి, ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండని కోరారు. మాలిక్యూల్స్, ఔషధాలను డిజైన్ చేయండి, క్లినికల్ అనలిటిక్సు నడపండి, ఎఐ ప్లాట్ఫారమ్లను అభివృద్ధి చేయండి, డిజిటల్ ం

తయారీని ముందుకు తీసుకెళ్లండని వెల్లడించారు. మా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారని సీఎం రేవంత్ తెలిపారు. మనమంతా కలిసి పనిచేస్తే హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుండి ప్రపంచ జీవవిజ్ఞాన రాజధానిగా ఎదుగుతుందని తెలిపారు. ప్రపంచానికి తెలంగాణ సిద్ధంగా ఉంది. తెలంగాణ అంటే వ్యాపారం.. తెలంగాణ ఎదుగుతోంది.. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములుకండి.. అని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు.

# ఘనంగా కేసీఆర్ బర్త్డే

హైదరాబాద్, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలు మంగళవారం తెలంగాణ భవన్లో అత్యంత వైభవంగా జరిగాయి. మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీష్ దావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేసీఆర్ వయ సును పురస్కరించుకుని పార్టీ నేతలు 72 కిలోల భారీ కేక్ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి కేటీఆర్ భావోద్వేగ ప్రసంగం చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామన్న ప్రత్యర్థుల వ్యాఖ్యలపై మం డెపడుతూ.. "తెలంగాణ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాళ్లు.. దాన్ని ఎవ్వరూ చెరపలేరు" అని స్పష్టం చేశారు. కేసీఆర్ ఎన్నడూ తానూ జాతిపితనని చెప్పుకోలేదని, తెలంగాణకు

స్వాతంత్ర్యం తెచ్చిన 'బాపు' లాంటి వ్యక్తి కాబట్టే ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు. "తెలంగాణలో రెండు జాతులే ఉన్నాయి.. ఒకటి తెలంగాణ వాదుల జాతి, రెండోది ద్రోహుల జాతి. కేసీఆర్ ఒక శిఖరం వంటి వారు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించిన వ్యక్తిగా కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ప్రస్తుత పాలకులకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మూడేళ్ల తర్వాత మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని,

కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా లేవని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. వేడుకల్లో భాగంగా కేసీఆర్ ఉద్యమ ప్రస్థానం, పదేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని, తెలంగాణ ఉద్యమ నేపథ్య పాటలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఉండాలా, వద్దా అనేది అర్థం కావడం లేదు

తొర్రూరులో జరిగిన మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక తీరును చూశాక రాజకీయాల్లో ఉండాలా, వద్దా అనేది అర్థం కావడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్ రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. తొర్రూరులో 16 వార్డులకు గాను 9 బీఆర్ఎస్, 7 కాంగ్రెస్ గెలుచుకున్నాయి. ఎక్స్అఫీషియో ఓట్లతో కలిపి రెండు పార్టీల బలాలు సమానమయ్యాయి. దీంతో లాటరీ తీయడంతో కాంగ్రెస్ రెండో వార్డు కౌన్సిలర్ శ్రావణ్ కుమార్ చైర్మన్ అయ్యారు. ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో తొర్రూరులో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఓ సమయంలో ఎర్రబెల్లి దయాకర్ రావుతో పాటు, పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ మున్సిపాలిటీని దక్కించుకుంది. తొర్రూరు మున్సిపాలిటీని కోల్పోవడంతో ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగాలకు లోనయ్యారు. రేయింబవళ్లు పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలకు ఏం సమాధానం చెప్పాలని రోదిస్తూ అక్కడున్న పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల తీరు సరిగ్గా లేదని అన్నారు. ఇంత అరాచకంగా ఎన్నికలు నిర్వహించడమేమిటని ప్రశ్నించారు. కార్యకర్తలు తెగించి పోరాడారని అన్నారు. పోలీసులు రాజ్యాంగ విరుద్ధంగా పని చేశారని అసహనం వ్యక్తం చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత దగా, మోసం చూడలేదని కన్నీరు పెట్టుకున్నారు. ఎన్నిక అప్రజాస్వామికంగా నిర్వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి చూస్తుంటే రాజకీయాల్లో ఉండాలో, వద్దో కూడా అర్థం కావడం లేదని అన్నారు. తొర్రూరు ప్రజలు తమకు పట్టం కడితే ఈ ప్రభుత్వం అన్యాయంగా మున్సిపాలిటీని దక్కించుకుందని అన్నారు. తనను, తన భార్యను అన్యాయంగా అరెస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొర్రూరులోని తన కార్యాలయానికి కూడా వెళ్లనీయడం లేదని ఆరోపించారు. విప్ జారీ చేయకుండా అన్యాయంగా అరెస్టు చేశారని అన్నారు.

# ఆ యుద్ధ నౌకలు మునిగిపోవచ్చు ట్రంప్‌నకు ఖమేనీ హెచ్చరికలు

- **మొదటి పేజి తరువాయి**

ప్రపంచంలో బలమైన సైనిక శక్తి ఉన్నవాళ్లకూ తీవ్ర ఎదురుదెబ్బ తగలవచ్చన్నారు. ఇరాన్‌లో పాలన మార్పు, యుద్ధ నౌకల మోహరింపుపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న ప్రకటనల నేపథ్యంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు. జెనీవా వేదికగా ఇరాన్-అమెరికాల మధ్య పరోక్ష అణు చర్చలు జరుగుతున్న వేళ ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం."తమ సైన్యం ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనదని అమెరికా అధ్యక్షుడు చెబుతున్నారు. అయితే, ఒక్కోసారి అది కోలుకోలేనంత దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఇరాన్ దిశగా యుద్ధ నౌకలను పంపించామని ప్రకటనలు చేస్తున్నారు. ఆ నౌకలు నిజంగా ప్రమాదకరమైనవి. కానీ, వాటిని సముద్రంలో ముంచేసే సామర్థ్యమున్న

ఆయుధం మరింత ప్రమాదకరం. 47 ఏళ్లుగా ఇస్లామిక్ రిపబ్లిక్‌ను ఏమీ చేయలేకపోయామని అమెరికా అంగీకరించడం శుభపరిణామం. ఎన్నటికీ ఏమీ చేయలేరు. అణు చర్చలు జరుపుదాం అంటున్నారు. కానీ, చివరకు మీ దగ్గర అణ్వాయుధాలు ఉండకూదని చెబుతున్నారు. చర్చల ఫలితాలను ముందుగానే నిర్ధరించడం తప్పిదం, మూర్ఖత్వమే" అని ఖమేనీ వరుస ట్వీట్లలో పేర్కొన్నారు.

**మూడు గంటల్లో ముగిసిన చర్చలు..**

జెనీవా వేదికగా అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన అణు చర్చలు మూడు గంటల్లో ముగిశాయి. చర్చల సమయంలోనే హర్మూజ్ జలసంధిలో ఇరాన్ సైనిక విన్యాసాలు చేపట్టింది. ఈ సందర్భంగా జలసంధిని కొన్ని గంటల పాటు మూసివేసింది. ఈ క్రమంలో లైవ్ క్షిపణులను ప్రయోగించడం గమనార్హం. ఆ ప్రాంతంలో అమెరికా సైన్యాన్ని మోహరిస్తున్న వేళ టెహ్రాన్ ఈ చర్యలకు ఉపక్రమించింది.

# 'ఐబొమ్మ' రవికి బెయిల్ మంజూరు...

- **మొదటి పేజి తరువాయి**

దక్షిణ భారత సినిమాలు, ఓటీటీ కంటెంట్‌ను అక్రమంగా అప్‌లోడ్ చేస్తూ సినీ పరిశ్రమకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించాడనే ఆరోపణలతో రవిపై ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో అరెస్టయిన నాటి నుంచి రవి జైల్లోనే ఉన్నాడు. గతంలో అతని బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు, హైకోర్టు తిరస్కరించాయి. తాజాగా మరోసారి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, కఠిన షరతులతో బెయిల్‌కు అంగీకరించింది.

కోర్టు విధించిన షరతులు

పాస్‌పోర్ట్‌ను కోర్టుకు సరెండర్ చేయాలి. ప్రతిరోజూ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసుల ముందు హాజరు కావాలి. కోర్టు అనుమతి లేకుండా

దేశం విడిచి వెళ్లరాదు. ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఈ నిబంధనలకు కట్టుబడి ఉండాలన్న ఆదేశాలతో రవి జైలు నుంచి బయటకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. ఐబొమ్మ సైట్ వల్ల కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే పైరసీకి గురవుతుండటంతో చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో రవికి బెయిల్ లభించడం కేసులో కీలక పరిణామంగా మారింది.

# ఐదు నుంచి పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లు

- **మొదటి పేజి తరువాయి**

హౌసింగ్ పాలసీపై పొంగులేటి సమీక్ష నిర్వహించారు. మురికివాడల్లో నివసిస్తున్న పేదలు హైదరాబాద్ నగరానికి దూరంగా పోతే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందని ఇతర ప్రాంతాల్లో ఇళ్లను తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హౌసింగ్ శాఖ అధికారులు మంత్రులకు వివరించారు. గతంలో 42వేల నివాసాలు నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని సర్వేలో తేలినట్లు చెప్పారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ "నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా ఇళ్లను నిర్మించే ఆలోచన చేస్తున్నాం. మురికివాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే విధంగా ప్రణాళికలు జరుగుతున్నాయి. వచ్చే మంత్రివర్గ సమావేశంలో చర్చించి దీనిపై తుది నిర్ణయం తీసుకుంటాం. నగరంలోని మూడు కార్పొరేషన్ల కమిషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో పని చేయాలి. ఆయా ప్రాంతాల్లో స్థలాలను గుర్తించాలి. అక్కడ ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారు? ఎన్ని ఇళ్లను నిర్మించవచ్చు? వంటి వివరాలతో పది రోజుల్లో నివేదిక అందజేయాలి. శిథిలావస్థకు చేరిన జేఎన్ఎన్‌యూఆర్ఎం నివాసాల స్థానంలో కూడా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే ఆలోచన చేస్తున్నాం.

**మధ్య తరగతి కోసం ఆర్ఆర్ఆర్-ఓఆర్ఆర్ పరిధిలో నివాసాలు..**

మూడు కార్పొరేషన్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్ధిదారులకు ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేయాలి. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లకు మార్చి చివరి నాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలి. అసంపూర్తి నిర్మాణాలు పూర్తి చేయడంతోపాటు మౌలిక వసతులకు హౌసింగ్ కార్పొరేషన్ నుంచి మంజూరు చేయాలి. విద్యుత్ పంపిణీ సంస్థలు మీటర్లను రెండు పడక గదుల లబ్ధిదారుల పేర్లమీదకు బదిలీ చేయాలి. ఆర్ఆర్ఆర్-ఓఆర్ఆర్ పరిధిలో మధ్య తరగతి ప్రజల కోసం గతంలో కేపీహెచ్‌బీలో నిర్మించిన మాదిరిగానే ఇళ్లను నిర్మిస్తాం. ఇందుకోసం నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక అందించాలి" అని అధికారులకు మంత్రి పొంగులేటి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ శాఖ కార్యదర్శి గౌతమ్, మూడు కార్పొరేషన్ల కమిషనర్లు, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

## అధికారుల తీరుపై రేవంత్ అసంతృప్తి..

# సస్పెండ్ చేస్తానని వార్నింగ్

తెలంగాణలో పురపాలక శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లకపోవడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయంలో ఈరోజు నిర్వహించిన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖపై సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఉదయం నుంచి ఫీల్డ్‌లో ఉండాలి. పారిశుద్ధ్యం, రోడ్ల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్లు శుభ్రంగా లేకపోతే అక్కడికక్కడే అధికారులను సస్పెండ్ చేస్తాను" అని హెచ్చరించారు. నూతనంగా ఎన్నికైన మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ఒక రోజు శిక్షణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. నగరంలో స్మార్ట్ పోల్స్ ఏర్పాటుపై అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ బాగా ఉన్న చోట్ల పీపీపీ విధానంలో స్కైవాక్ బ్రిడ్జిలు నిర్మించాలని చెప్పారు. నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ సమీపంలో మల్టీలెవల్ కార్ పార్కింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నియంత్రణపై జాగ్రత్తలు తీసుకోవాలని... ప్రభుత్వ కార్యక్రమాలకు 10 శాతం బోర్డులు కేటాయించాలని అన్నారు. అనధికార బోర్డులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడ్వర్టైజింగ్ బోర్డుల నుంచి సంవత్సరానికి ఒకసారి ఫీజు వసూలు చేయాలని సూచించారు. అన్ని పార్కుల వివరాలు సేకరించాలన్నారు.

## భారత్ - ఫ్రాన్స్ సరికొత్త రక్షణ శకం

ముంబై, ఫిబ్రవరి 17: భారత పర్యటనలో ఉన్న ఫ్రాన్స్ =ధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ తో ప్రధాన మంత్రి రేంద్ర మోదీ ముంబైలో భేటీ అయ్యారు. మూడు జుల పర్యటనలో భాగంగా సోమవారం రాత్రి మెక్రాన్ ముంబైకి వచ్చారు. దీంతో ప్రధాని మోదీ మహారాష్ట్ర క్భవనకు మంగళవారం మధ్యాహ్నం చేరుకుని ఎక్రాను సాదర స్వాగతం పలికారు. లోక భవన్ వద్ద ధానికి మహారాష్ట్ర, గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్ క్వాగతం పలికారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్తో మావేశమయ్యేందుకు ప్రదానమంత్రి మోదీ మహరాపభవన్కు చేరుకున్నారని, ఆయనకు సాదర స్వాగతం పలికామని ఆచార దేవ్ ప్రత్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. మెక్రాన్ తన పర్యటనలో భాగంగాఫస్ట్ లేడీ బ్రిగిట్టె మెక్రాన్తో కలిసి మంగళవారం ఉ దయం తేజ్ హోటల్ వద్ద 2008 ముంబై ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. మెక్రాన్ పర్యటనను స్వాగతిస్తూ ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా మంగళవారం ఉదయం పోస్ట్ పెట్టారు. మెక్రాన్కు స్వాగతమని, ఈ పర్యటనలో భారత్-ఫ్రాన్స్ సంబంధాలను మరో స్థాయికి తీసుకు వెళ్లేందుకు ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య చర్చలు వివిధ రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రపంచ పురోగతికి దోహదం చేస్తాయని విశ్వసిస్తున్నామని అన్నారు. ముంబై, ఢిల్లీలో మెక్రాన్తో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నట్టు మోదీ పేర్కొన్నారు. మెక్రాన్ భారత్ పర్యటనలో భాగంగా ఈనెల 19న ఢిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొంటారు. మెక్రాన్ -మోదీ మధ్య జరిగే ద్వైపాక్షిక చర్చల్లో భారత్కు 114 రఫేల్ యుద్ధ విమానాల సరాఫరాకు ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన ఈ ఒప్పందం దేశ చరిత్రలోనే అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలువనుంది.

## సోషల్ మీడియాకు 'వయసు' కత్తెర

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: సామాజిక మాధ్యమాల వినియోగం

వల్ల తలెత్తుతున్న దుష్పరిణామాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకోబోతోంది. సోషల్ మీడియా వినియోగంపై వయసుల వారీ పరిమితులు (ఏజ్బే స్డెట్రిక్షన్స్) విధించే దిశగా అడుగులు వేస్తోంది. ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో భాగంగా కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు.

**అవసరమని భావిస్తున్నాం: కేంద్ర మంత్రి**

ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలపై డీపేఫేక్ లు, అసభ్యకర కంటెంట్ పెరుగుతున్న నేపథ్యంలో వయసు ఆధారిత నియంత్రణలు తప్పనిసరి అని మంత్రి పేర్కొన్నారు. "మేం ప్రస్తుతం వివిధ సోషల్ మీడియా ప్లాట్ఫామ్లతో చర్చలు జరుపుతున్నాం. ఇప్పటికే ఆస్ట్రేలియా, ఫ్రాన్స్వంటి దేశాలు చిన్నారుల సోషల్ మీడియా వినియోగంపై నిషేధం లేదా కఠిన నియంత్రణలు విధించాయి. భారతదేశంలో కూడా ఇటువంటి నియంత్రణ వ్యవస్థ అవసరమని మేము భావిస్తున్నాం" అని ఆయన వివరించారు. ఇటీవల బడ్జెట్ సందర్భంగా ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే కూడా దేశంలో పెరుగుతున్న 'డిజిటల్ అడిక్షన్'పై ఆందోళన వ్యక్తం చేసింది. యువతలో స్మార్ట్ఫోన్ల వ్యసనాన్ని తగ్గించేందుకు వయసు ఆధారిత సోషల్ మీడియా అందుబాటు వ్యవస్థ ఉండాలని సిఫార్సు చేసింది.

పలువురు ఎంపీలు సైతం పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తడం గమనార్హం. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రాథమిక సంప్రదింపుల దశలో ఉంది. కాగా, వినియోగదారుల వయసును ఎలా నిర్ధారించాలి? చిన్నారులకు హానికరమైన కంటెంట్ చేరకుండా టెక్ సంస్థలు ఎటువంటి సాంకేతిక మార్పులు చేయాలి? అనే అంశాలపై ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించి ఒక సమగ్రమైన మార్గదర్శకాలను కేంద్రం విడుదల చేసే అవకాశం ఉంది.

## బంగ్లా ప్రధానిగా రహమాన్ ప్రమాణం

- **మొదటి పేజి తరువాయి**

భిన్నంగా బంగ భవన్‌ను కాదని జతియా సంసద్‌వద్ద ఉన్న దక్షిణ ప్లాజా బహిరంగ ఆవరణలో ఆయన ప్రమాణం చేశారు. అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ ఆయనతో ప్రమాణం చేయించారు. రహమాన్‌తోపాటు 25 మంది క్యాబినెట్, 24 మంది సహాయ మంత్రులు ప్రమాణం చేశారు. వివిధ పార్టీల నాయకులు, సైన్యాధికారులు, భారత లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ, పాకిస్థాన్‌కు చెందిన పలువురు నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కొత్త క్యాబినెట్‌లో ఇద్దరు మైనారిటీ వర్గానికి చెందిన సభ్యులున్నారు. బీఎన్‌పీ ఉపాధ్యక్షుడు నితాయ్ రాయ్ చౌధురి, (హిందువు), దీపేన్ దివాన్‌లకు (బౌద్ధం) క్యాబినెట్‌లో చోటు దక్కింది. రహమాన్‌తో ఓం బిర్లా సమావేశమయ్యారు. ప్రధాని మోదీ అభినందనలను ఆయనకు తెలియజేశారు. భారత పర్యటనకు రావాలని ఆహ్వానించారు.

# అదో తుగ్లకీయ కమిషన్

- **మొదటి పేజి తరువాయి**

ఆరోపించారు. భాజపా ఆదేశానుసారం ఓటరు జాబితాల్లో మార్పు చేర్పులు చేస్తోందని విమర్శించారు. ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకొని ప్రజల్ని ఇబ్బందుల పాలుచేసిన దిల్లీ చక్రవర్తి సుల్తాన్ మహమ్మద్ బిన్ తుగ్లక్‌లా, జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్‌లా వ్యవహరిస్తూ కమిషన్ బెంగాల్ ఓటర్లను యాతనలకు గురిచేసిందని ముఖ్యమంత్రి విలేకరుల సమావేశంలో అన్నారు. ఈసీ నిబంధనల్ని ఉల్లంఘిస్తోంది, సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తోంది, అది సృష్టించిన అయోమయం కారణంగా మరణాలు కూడా సంభవించాయి అని మమత పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఓటరు నిర్ధారణకు ఆమోదిస్తున్న డాక్యుమెంట్లను పశ్చిమ బెంగాల్‌లో ఆమోదించడం లేదని ఆమె తెలిపారు. బెంగాల్ భారతదేశంలో భాగం కాదా అని ప్రశ్నించారు. సర్ కారణంగా తలెత్తిన మానసికాందోళన, పని ఒత్తిడి బెంగాల్‌లో 160 మరణాలకు కారణమైందన్నారు.

# తీరంలో యుద్ధ నౌకల జాతర

ఈ సందర్భంగా చీఫ్ నేవల్ అధికారులు, ఫ్లీట్ కమాండర్లు, డీజీసీజీ, సీజీసీ(ఈఎస్), ఇతర కమాండర్లతో రాష్ట్రపతి గ్రూప్ ఫొటో దిగారు. అంతకుముందు దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు స్వాగతం పలికారు.

**తుది సన్నాహకాలు పూర్తి**

ఐఎఫ్ఆర్‌లో భాగంగా బుధవారం ఐఎన్ఎస్-సుమేధ నౌకపై రాష్ట్రపతి ప్రయాణిస్తారు. ఆరు వరుసల్లో నిలిపిన 71 యుద్ధనౌకల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం నౌకా దళం నిర్వహించిన తుది సన్నాహక విన్యాసాలను నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విక్రాంత్‌పైకి మిగ్-29 జెట్ విమానాలు చేసిన ల్యాండింగ్, టేకాఫ్ విన్యాసాలు సందర్శకులను మైమరిపించాయి. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొననున్నాయి.

**విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

బుధవారం జరిగే ఫ్లీట్ రివ్యూలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం రాత్రి విశాఖ చేరుకున్నారు. ఎంపీ శ్రీభరత్, జిల్లా ఉన్నతాధికారులు, నేవీ అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం నేరుగా పోర్టు గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు.

విందు అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఉపముఖ్యమంత్రి

పవన్ కల్యాణ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి, గవర్నర్ అబ్దుల్ నజీర్, తూర్పు

నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లా, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ వివిధ దేశాల నౌకాదళ అధికారులు, కమాండోలు

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ ప్రభంజనం......!

**జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,**మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు జిల్లాలోని అత్యుత్తమ పర్సంటేల్స్ సాధించి ప్రభంజనం సృష్టించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన భువన్ శ్రీ సత్య శివ రామ్ 95.6 పర్సెంటేల్ తో ప్రభంజనం సృష్టించగా మరో విద్యార్థిని దివాకర్ నందిని 92.22 పర్సెంటేల్ తో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. వీరితోపాటు కె. సతీష్ కుమార్ గౌడ్, జి. రామ్ చరణ్, వి. అక్షయ సాహితి లు సైతం మెయిన్ ఫలితాలలో ఉత్తమ పర్సెంటేల్స్ తో అడ్వాన్స్ కి అర్హత సాధించడమే కాకుండా భద్రాచలం డివిజన్ చరిత్రలోనే కని విని ఎరగని ఫలితాలతో చరిత్ర సృష్టించారు. గడిచిన పదేళ్లుగా పరీక్షలు ఏదైనా ఫలితాలు మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతం అన్న రీతిలో ఇంటర్, ఎంసెట్, నీట్, మెయిన్స్ తదితర పోటీ పరీక్షలలో అగ్రస్థానంలో నిలుస్తున్న లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు 2026వ సంవత్సరం ఫలితాల లో జైత్రయాత్రను జే ఈ ఈ మెయిన్స్ తోనే ప్రారంభించారని చెప్పాలి. ఈ సందర్భంగా లిటిల్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు, గణిత అధ్యాపకులు ఎండి బషీర్ లు మాట్లాడుతూ మంగళవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ మొదటి విడత ఫలితాలలోనే నిత్య విద్యార్థులు ఉత్తమ పర్సంటేల్స్ తో ప్రభంజనం సృష్టించటం అభినందినీయమని అన్నారు. గత సంవత్సరం ఎంసెట్, నీట్ ఫలితాలలో సైతం విద్యార్థులే అగ్రస్థానం నిలవడంతో పాటు దేశంలోనే ఉత్తమ కళాశాలలో సీట్లను కైవసం చేసుకున్నారని గుర్తు చేశారు.విద్యార్థులలో పరీక్ష భయం పోగొట్టేందుకు అనేక దఫాలుగా నమూనా పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధతో విద్యను అందించడంతోనే ఈ ఫలితాలు సాధ్యమని అన్నారు. త్వరలో ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షల తో పాటు ఎంసెట్ నీట్ పరీక్షలకు సైతం విద్యార్థుల ను మానసికంగా సిద్ధం చేశామని ఇంటర్ ఫలితాలలో సైతం లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులే అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లిటిల్ ఫ్లవర్స్ సాధిస్తున్న విజయాలకు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పూర్తి సహాయ సహకారాలు అందించే తల్లితండ్రులేనని వారు స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో తమపై బాధ్యత మరింతగా పెరిగిందని భవిష్యత్తులో ఇంతకంటే మెరుగైన ఫలితాల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఘనంగా సీనియర్ న్యాయవాది బండారు అరుణ్ చంద్ జన్మదిన వేడుకలు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,**భద్రాచలం కోర్టు ఆవరణలో లాయర్స్ అందరూ కలిసి మంచి మనిషి, స్నేహశీలి, సీనియర్ న్యాయవాది ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాచలం డివిజన్ కన్వీనర్ బండారు అరుణ్ చంద్ అడ్వకేట్ జన్మదినాన్ని పురస్కరించుకొని లాయర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరూ బండారు అరుణ్ చందుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా కొంతమంది సీనియర్ సభ్యులు మాట్లాడుతూ అరుణ్ చంద్ రోజురోజుకు అభివృద్ధి చెందుతూ ఉన్నత శిఖరాలను అధిరోదించాలని కోరుకున్నారు.. తన పుట్టినరోజు సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలియజేసిన వారికి అరుణ్ చంద్ అడ్వకేట్ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు...

## ఘనంగాతెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి నాగులవంచలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యదర్శి వెంకటరామయ్య, వంకాయలపాటి లచ్చయ్య, మాజీ ఎంపీపీ రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, వంకాయలపాటి సత్యనారాయణ , బండి రామారావు,

మరిధులక్ష్మీ నారాయణ , షేక్ మదార్ , షేక్ మీరాసాహెబ్, శ్రీను, అచ్చయ్య కోపూరినవీన్, కొల్లి బాబు, నన్నక కొండయ్య, గడ్డం శ్రీను, చాపలమడుగు వీరబాబు, రహమతుల్లా, భగవాన్, కుటుంబరావు, సురేష్, కొండలు, గోగుల నరసింహారావు, షేక్ షీలర్ చలమయ్య, నన్నక నరసింహారావ,అంబటి వెంకటి, సామినేని బాబురావు, తోటకూరి చిన్న, అంబటి సత్యనారాయణ, బట్టు తిరుపతిరావు,అంబటి సైదేశ్వర రావు, ముప్పిడి వెంకటేశ్వర్లు,వంకాయలపాటి శివ,పెన్షనర్ సంఘ నాయకులు అంబటి శాంతయ్య,బిఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, అభిమానులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి.

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఫిబ్రవరి 17,** జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియెట్ పరీక్షలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు సంబంధిత విభాగాధిపతులను నియమించినట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా, నిష్పక్షపాతంగా జరిగేలా అనుభవం కలిగిన ఇన్విజిలేటర్లను నియమించాలని ఆదేశించారు.

పరీక్షల పర్యవేక్షణ కోసం ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రత విషయంలో పూర్తి అప్రమత్తత పాటించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల నిల్వ, పంపిణీ, రవాణా ప్రక్రియలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీస్ స్టేషన్లలో స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేసి భద్రత మధ్య రవాణా నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి అమలు చేసి, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల ప్రాంతంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు.

పరీక్షలు ముగిసిన అనంతరం జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సంబంధిత మూల్యాంకన కేంద్రాలకు పంపించేందుకు పోస్టల్ శాఖ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జవాబు పత్రాల సీలింగ్, భద్రతా తనిఖీలు, రవాణా ప్రక్రియలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని, నిర్ణీత కాలవ్యవధిలో గమ్యస్థానాలకు చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.

విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష నిర్వహించు రోజుల్లో ఉదయం 6.00 గంటల నుంచి 8.00 గంటల వరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచనలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు కల్పించి, ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచాలని సూచించారు.

మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్, పంచాయతీ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక వసతులను సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష రాయనున్న విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం ఒక గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

ఇంటర్మీడియెట్ పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వరరావు, టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, వైద్యశాఖ, పోలీస్ శాఖ, మున్సిపల్, పంచాయతీ, విద్యుత్, పోస్టల్ శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి సర్పంచులు నాయకత్వం వహించాలి.

**నూతన సర్పంచులకు రెండవ విడత శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,** గ్రామాల సమగ్రాభివృద్ధిలో గ్రామ పంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎస్ఎం ఓల్డ్ క్యాంపస్)లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు విడతల వారీగా శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా రెండవ విడత శిక్షణ కార్యక్రమం 17 ఫిబ్రవరి నుండి 21 వరకు నిర్వహించనున్నట్లు వివరించారు.రెండవ విడతలో భాగంగా అశ్వరావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన 233 మంది నూతన సర్పంచులు శిక్షణలో పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలు, బాధ్యతలు, కర్తవ్యాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని అన్నారు.శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామ పంచాయతీలకు అందుతున్న అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించి తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి వసతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పరిస్థితిని సర్పంచులు నిరంతరం పర్యవేక్షించి చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ లేదో పరిశీలించాలని సూచించారు. అక్షరాస్యత పెంపు, విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.జిల్లాలో ఉన్న పర్యాటక అవకాశాలను సద్వినియోగం చేసుకుని గ్రామాల ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇల్లందు పూబెల్లి, రోళ్ళపాడు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి ప్రాంతాల్లోని కారుకొండ, జూలూరుపాడు ప్రాంతంలోని వ్యవసాయ విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందే అవకాశముందని తెలిపారు.సర్పంచులు పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా గ్రామంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామస్తులకు అదనపు ఆదాయ వనరులు సృష్టించవచ్చని, పశుసంపద అభివృద్ధి, మేత సంపద పెంపుతో ప్రభుత్వ సబ్సిడీలుగ్రామాల్లో పొందే అవకాశముందని వివరించారు.18 నుండి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి యువతను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సర్పంచులను కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సర్పంచులకు శిక్షణ కిట్లను అందజేశారు. గ్రామ పాలనకు అవసరమైన మార్గదర్శక పుస్తకాలు, చట్టపరమైన సూచనలు, అభివృద్ధి పథకాల సమాచార పత్రాలు తదితర అంశాలు కిట్లలో అందజేయబడినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేపాక గ్రామంలో శ్రీ భవాని శంకర స్వామి కళ్యాణం రథోత్సవం.







**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి17.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని రేడ్ల రేపాక గ్రామంలో శ్రీ భవాని శంకరా స్వామి వారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా శ్రీ శివ కల్యాణ మహోత్సవం ఘనంగా గ్రామ పెద్దలు సమక్షంలో నిర్వహించినారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు పాల్గొని మొక్కులు సమర్పించి ఒదిబియ్యాలు సమర్పించినారు.

17 తారీకున మంగళవారం రోజున ఉదయం నాలుగు గంటలకు అగ్ని గుండాలు ప్రభ. గ్రామ మహిళలచే కోలాటాలతో స్వామివారి రథోత్సవం ఊరేగింపు ఘనంగా రెళ్ళ రేపాక గ్రామ ప్రజలు నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి ప్రదాత రేపాక ప్రదీప్ రెడ్డి సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి మాజీ సర్పంచ్ మాధ శంకర్ గుడి చైర్మన్ చివ్వా బిక్షపతి బద్దం నరసింహ జంగం శంకర్ సూర్యనారాయణ జాంగిర్ సలీం మరియు ధర్మకర్తలు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ పాలకమండలి సిబ్బంది యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించినారు

## బ్యాంకు ఖాతాదారులకు భద్రత పట్ల అవగాహన సదస్సు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచలోని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఇండియా నిబంధన ప్రకారం ప్రతి ఖాతాదారుడు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయించుకోవాలని, బ్యాంకు మేనేజర్ సిహెచ్ రీటా పేర్కొన్నారు.మోసాలను అరికట్టటానికి మరియు ఖాతా లావాదేవీలు సురక్షితంగా ఉండటానికి ఈ కేవైసీ ఉపయోగపడుతుందని వారుతెలిపారు.ఈకేవైసీఅప్డేట్ లేకపోతే భవిష్యత్తులో నగదు విత్ డ్రా లేదా బ్యాంకింగ్ సేవలలో ఇబ్బందులు ఎదురవుతాయని ఆమె తెలిపారు. ప్రతి వినియోగదారుడు తప్పనిసరిగా కేవైసీని నిర్ణీత గడువులోగా అప్డేట్ చేపించుకోవాలని ఆమె కోరారు.పొదుపు యొక్క అవశ్యకతను ఆమె ఈ సందర్భంగా ఖాతాదారులకు వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వంకాయలపాటిదీపిక, జి. లావణ్య,యు.నాగేశ్వరరావు,
ఏ పర్వతాలుతదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో అన్నదానం



**ఫిబ్రవరి 17 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలో గల, మాఘ అమావాస్య పురస్కరించుకొని చేగుంట పట్టణ కేంద్రం లోని వాసవి కన్యకా పరమేశ్వరి మాత దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి మాత అనుగ్రహంతో ప్రతి అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద కార్యక్తమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తొడుపునూరి నగేష్ పేర్కొన్నారు. అనంతరం వాసుదేవా చారి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి అన్న ప్రసాదన్ని నైవేద్యాన్ని సమర్పించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, రాజేశ్వర్ సార్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు హనుమయ్య,బాలేశం, మాజీ ఎంపిటిసి వెంకటలక్ష్మి రముురాములు. అయిత పరంజోఁతి. సొసెటీ డెరెకర్ బచు రమేప్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు అత్యధిక పరిహారం...



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సింగరేణి మండలం బాజు మల్లాయి గూడెం, రేలకాయపల్లి గ్రామాల భూ నిర్వాసిత రైతులతో చర్చించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి- 18:సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి భూ సేకరణకు నిబంధనల మేరకు అత్యధిక పరిహారం మంజూరు చేసి, భూనిర్వాసితుల ఖాతాలకు జమచేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ మంగళవారం సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయలపల్లి గ్రామాలలో సీతారామ ఎత్తిపోతల పథకం నిమిత్తం భూ సేకరణ కు సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సింగరేణి మండలం బాజు మల్లాయిగూడెం, రేలకాయపల్లి గ్రామాలలో సీతా రామ ఎత్తిపోతల పథకం 13వ ప్యాకేజీ నిర్మాణంలో భాగంగా భూ సేకరణ చేయాల్సి ఉండగా, భూ సర్వే నిర్వహించి అవార్డులు ప్రకటించామని, ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించామని అన్నారు. ప్రాజెక్ట్ రావాలని, అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి, భూసేకరణ చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ప్రాజెక్టుతో సాగునీరు అంది, అక్కడి భూములు సారవంతం అవుతాయన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూమిలో ఉన్న వ్యవసాయ పంపు సెట్ల, చెట్లు, సుబాబుల్ చెట్లు, ఇతర నిర్మాణాలకు సెపరేట్ గా పరిహారం అందించామని అన్నారు. సుబాబుల్ చెట్లకు అటవీ శాఖ చే అంచనాలు చేయించి, పరిహారం అందించామన్నారు. రైతుల కోరిక మేరకు అటవీశాఖ అధికారులచే మరోసారి పరిశీలనలు చేసి, సుబాబుల్ చెట్ల విషయమై తగు న్యాయం చేస్తామన్నారు. కలెక్టర్ గా తనకున్న అధికారాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు గరిష్ట పరిహారం అందజేసినట్లు, భూ నిర్వాసిత రైతులందరూ అంగీకరించి, భూ సేకరణకు సహకరించాలని, పనులకు ఆటంకం కల్గించవద్దని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎస్.డి.సి. ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ కె. బాబూరావు, డిఇ ఎస్. కిషోర్, సింగరేణి మండల తహసీల్దార్ ఆనంతుల రమేష్, నిర్వాసిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లెపల్లి ప్రబాకర్, సంపంగి పద్మ, నకిరకంటి చిట్టిబాబు లను పార్టీ నుండి బహిష్కరణ

- పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి



సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :మూడు సంవత్సరాల కిందట సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీలో విలీనమైన క్రాంతి పార్టీకి చెందిన మల్లెపల్లి ప్రబాకర్, పార్టీ కార్యదర్శిగా ఉంటూ పార్టీ రాజకీయ, నిర్మాణ వ్యతిరేక పనివిధానానికి పాటుపడుతున్న క్రమంలో సోమవారం రోజు పార్టీ నుండి, పార్టీ భాధ్యతల నుండి తొలగించడం జరిగిందని పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి మంగళవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో వెల్లడించారు. పార్టీలో ప్రబాకర్ అరాచక చర్యలకు వంతపాడుతున్న పిఓడబ్ల్యు(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మలతో పాటు తెలంగాణ రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు లను చంద్రపుల్లారెడ్డి పార్టీ, ప్రజా సంఘాల నుండి భహిష్కరణకు గురిచేస్తున్నామని ప్రకటించారు. పార్టీ శ్రేణులు, ఇలాంటి రాజ్యం ఏర్పాటు చేసిన విప్లవ వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. వీరు చేసే తప్పుడు ప్రకటనలను, ప్రచారాలను నమ్మరాదని కోరారు. ఇటీవల సిరిసిల్ల పోలీసులు అరెస్టుచేసిన నకిలీ నక్సలైట్ల ఘటన నేపథ్యంలో తీవ్రంగా బెంబేలెత్తిపోయి, చివరికి అందరికి అందరు అధికార, ప్రతిపక్ష కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్. పార్టీలలోకి వెళ్ళడానికి సిద్దపడ్డారని అన్నారు. ఇలాంటి నేడు అసలైన చంద్రపుల్లారెడ్డి పార్టీ వారసులుగా చెప్పుకొంటూ, నిజామాబాద్, అదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట తధితర ప్రాంతాల్లో పార్టీ పేరుచెప్పి అక్రమ దందాలు, ఆర్థిక వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇలాంటి విప్లవ ప్రతిఘాత శక్తులు పనిగట్టుకుని చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని హితవు చెప్పారు. లేనియెడల విప్లవ ప్రజానీకమే తగిన బుద్ధి చెప్పుతారని ఈసందర్భంగా హెచ్చరించారు. పార్టీ, ప్రజాసంఘాలకు చెందిన శ్రేణులు అన్నిరకాల దిగజారి చేస్తున్న ఇలాంటి చౌకబారు, నీతిబాహ్య ప్రచారాలను ఎప్పటికప్పుడు ముక్త కంఠంతో ఖండించాలని సూచించారు.

## ప్రతి విద్యార్థి చదివేలా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బోధన ప్రక్రియలు నిర్వహించాలి-

అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ






సికె న్యూస్ ప్రతినిధి : ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలలోని మండల విద్యాశాఖ అధికారులు మరియు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ ఒక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.దీనికి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి చైతన్యజైని అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ డాక్టర్ శ్రీజ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదివేలా ప్రతి టీచర్ బాధ్యత వహిస్తూ బోధన అభ్యసన ప్రక్రియలను నిర్వహించాలని కోరారు. అదేవిధంగా వారి వారి పాఠశాలల్లో జరుగుతున్న ఎవ్రీ చైల్డ్ రైట్స్ అనే కార్యక్రమం ప్రగతిని సమీక్షించారు. అదేవిధంగా ఫౌండేషనల్ లీటరసీ మరియు న్యూమరసికి సంబంధించి మరియు ఎఫ్ ఎల్ ఎన్ శాంపిల్ స్టడీ కు సంబంధించి మరియు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ కు సంబంధించినటువంటి పలు కీలక సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మరియు ఏడు మండలాల విద్యాశాఖ అధికారులు మరియు ఏడు మండలాలకు సంబంధించిన ప్రాథమిక పాఠశాలల హెచ్ ఎమ్ లు పాల్గొన్నారు

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి.. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి- 18:ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏఈఆర్ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, తహశీల్దార్లు ఆనంతుల రమేష్, అరుణ, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.

పారిశ్రామికవేత కాంగ్రెస్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 14.
మండలంలోని ఏం తుర్కపల్లి గ్రామానికి చెందిన తోటకూర అయిలయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు మృతుడిది నిరుపేద కుటుంబం కావడంతో మొగిలిపాక స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ విషయాన్ని పారిశ్రామికవేత కాంగ్రెస్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన ఆయన మృతుడు అయిలయ్య కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా పంపించారు. ఈ మేరకు మంగళవారం మొగిలి పాక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తుర్కపల్లి గ్రామంలోని మృతుని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో మొగిలిపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు ఉపాధ్యక్షులు చెన్నారం మహేష్ ఉక్కుర్తి నవీన్ బజరంగ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలి పనులను ఈరోజు మత్కేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి కంచం ద్రౌపతి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కూలీ పని ప్రదేశంలో రోజుకు కనీసం 4 గంటలు క్రమంగా పని చేసి ప్రభుత్వం నిర్ణయించిన ₹306 కనీస వేతనాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అలాగే ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే కూలీలకు తాగునీరు, నీడ, అవసరమైన మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్.ఆర్.కె. రెడ్డి , టెక్నికల్ అసిస్టెంట్ వెంకట రమణ , ఫీల్డ్ అసిస్టెంట్ బండి అప్పారావు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## నాగులవంచ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలోని నాగులవంచ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలోమధిరవ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, రైతులు ఫార్మర్ రిజిస్టర్ తమ పేరు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. రైతులు తమ అవసరానికి తగ్గట్లు మాత్రమే యూరియాని వాడాలని,అధిక మొత్తంలో వాడకూడదని దానివల్ల నష్టం జరుగుతుందని ఆయన వివరించారు. నానో యూరియానుఉపయోగించడం వలన అధిక లాభాలు ఉన్నాయని రైతుల ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని ఆయనకోరారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారినిమానస,నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, ఉప సర్పంచ్ అంబటి శరత్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి బి కళ్యాణి,రైతులు నారగాని శ్రీనివాసరావు,ఆలస్యం బసవయ్య,అంబటి శాంతయ్య, ముత్తినేని వెంకటేశ్వరరావు, ఆలస్యం రవి,ఆలస్యంశ్రీనివాసరావు,ఎల్లంపల్లి సతీష్,తోటకూరి నాగేశ్వరరావు, నెల్లూరు రమేష్,అంబటిసత్యనారాయణ, గార్లపాటి కాంతారావు, వినోబా, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు సేవించిన వెంకన్న...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 17,బూర్గంపాడు మండలం, సారపాక మేడే కాలనీలో నివసిస్తున్న లాకవత్ వెంకన్న ఆత్మహత్యాయత్నాని కి పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.
గతంలో సారపాకలో ఆటో నడుపుతూ జీవనం సాగించిన వెంకన్న, ఉపాధి కోసం హైదరాబాద్ కు వెళ్లి కారు డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ మధ్య తన భార్య వేరే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్న విషయం తెలిసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయమై నిలదీయడంతో తనపై కేసులు పెట్టి వేధింపులకు గురి చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తీవ్ర మనస్తాపానికి గురైన వెంకన్న సెల్ఫీ వీడియో తీసుకుంటూ పురుగుల మందు సేవించినట్లు సమాచారం. అతడిని వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జవహర్ నగర్ లో ఘనంగా కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు

జవహర్ నగర్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కేక్లు కట్ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు



సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ అంబేద్కర్ స్టాచ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత, బంగారు తెలంగాణ నిర్మాత, జనహృదయనేత, తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన వేడుకలను జవహర్ నగర్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి ఆనంద ఉత్సవాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా కొండలు ముదిరాజ్ మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజులు కెసిఆర్ గారు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పొరేటర్లు, బి ఆర్ ఎస్ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చిన్న మండవ గ్రామంలో భీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలోకల్వ కుంట్లచంద్రశేఖర్.రావు జన్మదిన వేడుకలు.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం చిన్న మండవ గ్రామం దళితవాడలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని కెసిఆర్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

